


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా


ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 244 | మార్చ్ 23 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# కాంగ్రెస్ లో కొనసాగే పరిస్థితి లేదు.





మాజీ మంత్రి జీవన్ రెడ్డి..

- 25 న అభిమానులు..శ్రేయోభిలాషులతో సమావేశం.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ..
- నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం నాకు బాధాకరమే.
- శాసన మండలి లో ఒంటరి పోరాటం చేసిన..
- అధికారం లో ఉన్న ప్రజల పక్షం నిలబడి పోరాటం చేసిన..
- తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యం తో తెలంగాణ రాష్ట్రం పై తీవ్ర ప్రభావం..

## నేడు రైతుకు భరోసా!

**మన దునియా,హైదరాబాద్:మార్చి 22**

తెలంగాణ రైతులకునేడు సీఎం రేవంత్ రెడ్డి,సర్కార్ పంట పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా నిధులను విడుదల చేయనుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి నేడు సాయంత్రం ప్రారంభించనున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికగా.. రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. తెలంగాణలో మొత్తం 73 లక్షల మంది రైతులుండగా... వీరిలో తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు.ఈ మేరకు రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు అటు నుంచి రైతులకు చేరతాయి. ఇవాళ ఆదివారం సెలవు దినం కావడంతో రేపు సోమవారం రైతుల ఖాతా ల్లో పెట్టుబడి సాయం డబ్బులు జమవుతాయి. ఆ తర్వాత ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, చివరి విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు, 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.ఇక నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుండటంతో ఉత్తర, దక్షిణ తెలంగాణలోని 18 జిల్లాల రైతులకు మేలు జరగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ పరిశ్రమలో రూ.80 కోట్లతో రిఫైనరీని సైతం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అంటున్నారు. ఇది రెడీ అయితే స్థానికంగానే పామాయిల్‌ను ఉత్పత్తి చేయొచ్చునని చెబుతున్నారు. ఖమ్మం జిల్లా కల్లూరుగూడెం, కొణిజర్ల, ములుగు జిల్లా ఇంచర్ల, పెద్దపల్లి జిల్లా పెద్దరాత్‌పతి, వనపర్తి జిల్లా సంకిరెడ్డిపల్లి, గద్వాల జిల్లా బీచుపల్లిలో ఈ సంవత్సరాంతానికి మరో ఆరు కర్మాగారాలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.



## ఇజ్రాయెల్ అణు కేంద్రంపై ఇరాన్ భీకర దాడి

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు తీవ్రస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్‌లోని కీలకమైన డిమోనా అణు పరిశోధన కేంద్రమే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. తమపై గతంలో జరిగిన దాడులకు ప్రతీకారంగానే



## ఇరాన్‌పై దాడులు జరిగినా.. అణు ముప్పు తొలగిపోలేదు: ఐఏఈఏ హెచ్చరిక

ఇరాన్‌పై జరిగిన సైనిక దాడుల వల్ల ఆ దేశ అణు కార్యక్రమానికి తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, అసలు ప్రమాదం మాత్రం తొలగిపోలేదని ఐక్యరాజ్యసమితి అణు పర్యవేక్షణ సంస్థ (ఐఏఈఏ) హెచ్చరించింది. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వలు, కార్యక్రమాన్ని పునర్నిర్మించుకునే సామర్థ్యం




## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఇరాన్‌పై దాడులు జరిగినా.. అణు ముప్పు తొలగిపోలేదు: ఐఏఈఏ హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

చెక్కుచెదరకుండా ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రఫెల్ గ్రాసీ ఆదివారం ప్రసారమైన ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు."దాడుల కారణంగా ఇరాన్ అణు కార్యక్రమం గణనీయంగా వెనక్కి వెళ్లిందనడంలో సందేహం లేదు. అయితే, ఈ సంఘర్షణ ముగిశాక కూడా మేము అనేక ప్రధాన సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని గ్రాసీ తెలిపారు. ముఖ్యంగా, ఇరాన్ వద్ద నిల్వ ఉన్న 60 శాతం శుద్ధి చేసిన యురేనియం అత్యంత ఆందోళనకరమని, అది శిథిలాల కిందైనా భద్రంగానే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దాడుల తర్వాత కూడా కొన్ని పరికరాలు పనిచేసే స్థితిలో ఉండవచ్చని, తమ ఇన్‌స్పెక్టర్లు (తనిఖీ అధికారులు) అక్కడికి వెళితే తప్ప నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయలేమని అన్నారు.సైనిక దాడుల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని తుడిచిపెట్టలేమని గ్రాసీ స్పష్టం చేశారు. "ఒకసారి నేర్చుకున్న విద్యను ఎవరూ మరచిపోలేరు కదా" అని వ్యాఖ్యానించారు. అణు కార్యక్రమాన్ని పునర్నిర్మించుకునే శాస్త్రీయ, పారిశ్రామిక పునాదులు ఇరాన్‌కు ఉన్నాయని, అత్యంత ఆధునిక సెంట్రిఫ్యూజ్‌లను ఎలా తయారు చేయాలో వారికి తెలుసని వివరించారు. ఇరాన్ విషయంలో తమకు గతంలోనే అనేక అనుమానాలు, సమాధానం లేని ప్రశ్నలు ఉన్నాయని గుర్తుచేశారు. "దాచుకోవడానికి ఏమీ లేకపోతే, మాకు చూపించండి" అని ఆయన ఇరాన్‌కు పరోక్షంగా సూచించారు.ప్రస్తుతం సైనిక చర్య కొనసాగుతున్నందున పునర్నిర్మాణ పనులు జరగడం లేదని, కానీ చాలా వరకు సామర్థ్యం ఇంకా మిగిలే ఉందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తిరిగి చర్చలు అత్యవసరమని ఆయన నొక్కిచెప్పారు.

## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు.మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్ అణు కేంద్రంపై ఇరాన్ భీకర దాడి


(మొదటి పేజీ తరువాయి)

ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దాడుల ధాటికి డిమోనా, ఆరాద్ పట్టణాల్లో 100 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ఛేదించుకుని ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అణు కేంద్రం సమీపంలో పడటంతో ఆ ప్రాంతంలో భారీ పేలుళ్లు సంభవించాయి. అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది మరింత విధ్వంసానికి దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఈ పరిణామంతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భద్రతా కేబినెట్‌తో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇరాన్‌లోని ప్రధాన చమురు, అణు కేంద్రాలపై ప్రతిదాడికి ఇజ్రాయెల్ వైమానిక దళం (IAF) సిద్ధమవుతున్నట్లు అల్ జజీరా, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ వార్తా సంస్థలు నివేదించాయి. ముందుజాగ్రత్త చర్యగా ఇజ్రాయెల్ తమ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేసింది.మరోవైపు, ఇరాన్ చర్యలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్‌కు పూర్తి రక్షణ కల్పిస్తామని వైట్ హౌస్ ప్రకటించింది. ఈ దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# కాంగ్రెస్ లో కొనసాగే పరిస్థితి లేదు.

**మన దునియా జగిత్యాల జిల్లా: మార్చి 22**




T. Jeevan Reddy
Ex. Minister

H.No. 7-6-258, Ashok Nagar,
JAGTIAL - 505 327,
Dist. Jagtial (T.G.)
Cell : 94400 71330

విజ్ఞప్తి..

నాలుగు దశాబ్దాలకుపైగా, నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు..

గత 20 మాసాల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను మీరు గమనిస్తున్నారు.

ఈ పరిస్థితులలో, ఇంకనూ అవమానాలకు గురి అవుతూ, మానసిక క్షోభతో, కాంగ్రెస్ పార్టీలో కొనసాగటం సాధ్యంకాని పరిస్థితులలో, 25-03-2026 రోజున భవిష్యత్ ప్రణాళిక కోసం JAGTIAL పట్టణం Gollapalli Road, BANDARI GARDEN లో ఉదయం 10=00 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, మీ సలహాలు, సూచనలతో, నా భవిష్యత్, రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, అండదండలతో, నాకు మానసిక స్థైర్యం కలిగిస్తు, మార్గదర్శకం కాగలరని మనవి.

సదా మీ తోడు కోరే..

జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.20 మాసాల నుండి జగిత్యాల లో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ లో కొనసాగటం ఆలోచించుకునే పరిస్థితి కల్పించాయి.నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగటం సాధ్యం కాదు అని అభిప్రాయానికి వచాను..నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవ బాధాకరం..అది నుండి ప్రజల పక్షం నిలబడి అధికార పార్టీ లో ఉండి కూడా పోరాటం చేసిన. ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేకర్ రెడ్డి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లిస్తామని హామీ ఇచి, జగిత్యాలలో అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని మంత్రి గా ఉండి కూడా ధర్నా చేసిన అని గుర్తు చేసిన.ఎలెక్ట్రిసిటీ అదనపు బిల్లు ఉపసంహరించాలని ఎమ్మెల్సీగా ఉండి కూడా ఉద్యమించిన.నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో శ్రీధర్ బాబుతో అనుబంధం తో మాట్లాడారు.నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు..పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సూచించాను.ప్రతిపక్ష పార్టీ గా దశాబ్ద కాలంగా పని చేసి, అధికారం వచ్చిన తర్వాత మా హక్కులు కాలారాస్తుంటే ఎంతకాలం భరించాలి.కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు దారులు పార్టీ నీ నడిపిస్తున్నారు.రాజకీయమే గౌరవం కోసం.. ఆ గౌరవం లేకపోవడంతో పార్టీ లో కొనసాగటం వల్ల ప్రయోజనం ఏమిటి..నా పరిస్థితి వివరించిన తర్వాత శ్రీధర్ బాబు కూడా సమాధానం చెప్పలేకపోయారు.జగిత్యాలలో కాంగ్రెసు ను ఐక్యంగా నిలపడానికి ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు అండగా నిలవడంతో ఈ స్థాయిలో ఎదిగిన.టీడీపీ పాలనలో సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.2014 లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాం.ఓడిన ఎన్నడూ నాకు ఓటమి అనే భావన రాకుండా..కార్యకర్తలు.. అభిమానులు..మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేసిన.నాలో అసహనం పెరుగుతుంది..ప్రత్యర్థి పై పోరాటం చేయటం...సహజం కానీ సొంత పార్టీ పై పోరాటం చేయటం ఎంత బాధాకరం.. మున్సిపల్ ఎన్నికల్లో నేను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు వచ్చిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేయలేకపోయిన..కాంగ్రెస్ లో కొనసాగటం సరి కాదని, వైదొలగాలని అభిప్రాయానికి వచ్చిన.25 న స్థానిక బండారి గార్డెన్ లో రాజకీయ సహచరులు, అభిమానులు, శ్రేయోభిలాశులతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం..రాష్ట్ర నాయకత్వం అధిష్టానం పై నెట్టివేస్తున్నారు.నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే పాత్ర సైతం ఉంది..తెలంగాణకు ఆధారం ప్రాణహిత నది.ప్రాణహిత నీరు వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకోవాలని తుమ్మడి హేట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.ఆదిలాబాద్ నుండి రంగారెడ్డి వరకు త్రాగు నీరు, సాగు నీరు పారిశ్రామిక అవసరాలకు ఆధారం ప్రాణహిత..తుమ్మడి హేట్టి జాప్యం తో ఉత్తర తెలంగాణ కరువు తలెత్తే ప్రమాదం ఉంది.ఇంత వరకు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టడం లేదు.. కాంట్రాక్టర్ మరమాతు పనులు చేపట్టకపోతే ప్రభుత్వమే చేపట్టి, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు..తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం ఎన్నికల్లో మేనిఫెస్టో లో పేర్కొన్నారు. ప్రజాహిత అంశాలు విస్మరించడం ఎంత వరకు సమంజసం. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ప్రభావం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది.మంత్రిగా నాకు అర్హత ఉంది . కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా..మండలి లో ఒంటరి పోరు చేసిన. రేవంత్ రెడ్డి.. భట్టి విక్రమార్క లా నేను నా స్థాయిలో పోరాటం చేసిన.నా సంయమనానికి పరిమితి ఉండదా ప్రజాస్వామ్యంలో నా స్వేచకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్న 25 నా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాం..జగిత్యాల తో నా అనుబంధం ఎవరు తెంచలేరు.నా చివరి శ్వాస వరకు జగిత్యాల తో అనుబంధం కొనసాగుతుంది.

# 25 ఏళ్లుగా అధికారంలో.. ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు



ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం


నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

## ఇరాన్ ప్రతీకార దాడితో వణికిన ఇజ్రాయెల్ నగరాలు.. !

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. తమ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై శనివారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలోని డిమోనా, అరద్ నగరాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ముఖ్యంగా, ఇజ్రాయెల్ ప్రధాన అణు పరిశోధన కేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే క్షిపణులు పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఆకాశం నుంచి నిప్పుల వర్షంలా దూసుకొచ్చిన క్షిపణులు జనావాసాలపై పడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. పేలుళ్ల ధాటికి పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇళ్ల తలుపులు, కిటికీలు ఊడిపడ్డాయి. ఇళ్లలోని సామాగ్రి చెల్లాచెదురుగా పడిపోయింది. ప్రాణభయంతో జనం పరుగులు తీయగా, ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఇరాన్ దాడిలో పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. అరద్ నగరంలో 84 మంది, డిమోనాలో 33 మంది గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. వీరిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో ష్రాప్నెల్ (క్షిపణి శకలాలు) తగిలి తీవ్రంగా గాయపడిన 10 ఏళ్ల బాలుడు, 40 ఏళ్ల మహిళ కూడా ఉన్నారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తమ దేశంలోని నతాంజ్ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ఏప్రిల్ 1 నుంచి నయా ట్రాఫిక్ రూల్స్?

**మన దునియా,హైదరాబాద్:మార్చి 22**



వాహన యాజమానుల్లారా మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్ లో ఉన్నాయా? తర్వాత కట్టుకోవచ్చులే అని లైట్ తీసుకుంటున్నారా? ప్రభుత్వం ఎప్పుడైనా డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటిం చినప్పుడు చూద్దాంలే అనుకుంటున్నారా?అయితే మీరు భారీ చిక్కుల్లో పడబోతున్నారు. ఏప్రిల్ 1, 2026 నుంచి ట్రాఫిక్ నిబంధనలు అస్స లు ఊహించని విధంగా కఠినం కాబోతున్నాయి. ఇకపై చలాన్లు కట్టకుండా తప్పించుకోవడం కుదరదు సరికదా.. మీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ వ్యాప్తం గా ఈ కొత్త రూల్స్‌ను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నయా రూల్స్ కేంద్ర మోటార్ వెహికల్ నిబంధనలకు అనుగుణం గా తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలను భారీగా సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వాహనంపై ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉండి, వాటిని నిర్ణీత సమయంలోపు చెల్లించక పోతే.. ఆ వాహన యజ మాని డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కూడా ఫ్రీజ్ చేయబడుతుంది. అంటే, చట్టపరంగా ఆ వాహనం రోడ్డుపై తిరగడానికి అనర్హ మైనదిగా పరిగణించబడు తుంది. ఒకవేళ లైసెన్స్ ఫ్రీజ్ అయిన తర్వాత కూడా వాహనాన్ని రోడ్డుపైకి తీస్తే, పోలీసులు దానిని వెంటనే సీజ్ చేస్తారు. ఇకపై చలాన్ పడిన తర్వాత దానిని చెల్లించడానికి గరిష్టంగా 45 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. ఈ గడువు ముగిసినా ఫైన్ పే చేయని పక్షంలో, ఆ వాహనంపై అధికారులు చర్యలు ప్రారంభిస్తారు. వాహనాన్ని రోడ్డు మీద నడపకపోయినా, ఇంట్లో పెట్టుకున్నా సరే.. డేటాబేస్‌లో అది బ్లాక్ లిస్ట్?లోకి వెళ్ళిపోతుంది. దీనివల్ల భవిష్యత్తులో వాహనాన్ని అమ్మాలన్నా లేదా ఇన్సూరెన్స్ రీన్యూవల్ చేయాలన్నా సాధ్యపడదు. ప్రభుత్వం గతంలో ఇచ్చినట్లుగా చలాన్లపై భారీ డిస్కౌంట్లు ఇచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు.

**తప్పుడు చలాన్లు పడితే ఏం చేయాలి?**

కొన్నిసార్లు టెక్నికల్ సమస్యల వల్ల లేదా కెమెరా తప్పుగా రీడ్ చేయడం వల్ల ఒకరి చలాన్ మరొకరికి పడుతుంటుంది. ఇలాంటి తప్పులను సరిదిద్దడానికి ప్రభుత్వం గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీని ఏర్పాటు చేయబోతోంది. చలాన్ పడిన వెంటనే మీ అభ్యంతరాలను ఇక్కడ వ్యక్తం చేయవచ్చు. ఒకవేళ అది నిజంగానే పొరపాటు అని తేలితే, నిర్ణీత సమయంలోపు ఆ చలాన్‌ను రద్దు చేస్తారు. దీని కోసం ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**నెలకు ఒకసారి ఆన్‌లైన్ చెక్ చేసుకోండి!**

వాహనదారులు ఇకపై చాలా జాగ్రత్తగా ఉండాలి. ట్రాఫిక్ పోలీసులు నేరుగా ఆపకపోయినా, సీసీ కెమెరాల ద్వారా చలాన్లు ఆటోమేటిక్‌గా జనరేట్ అవుతున్నాయి. కాబట్టి, మీకు మెసేజ్ రాకపోయినా సరే.. కనీసం నెలకోసారి ఆన్‌లైన్‌లో మీ వెహికల్ నంబర్‌తో చలాన్లు ఏమైనా ఉన్నాయేమో చెక్ చేసుకోవడం మంచిది. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, సిగ్నల్ జంప్ చేయకపోవడం వంటి ప్రాథమిక నియమాలు పాటిస్తే.. ఈ కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవచ్చు. లేదంటే మాత్రం మీ వాహనం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడం ఖాయం.

# సమయానికి రాని బస్సులతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు!

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:మార్చి 22**



ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించకపోవడం తో విద్యార్థులు, ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమయ పాలన పాటించడంలో సంబంధిత ఆర్టీసీ డిపో అధికారులు విఫలమవు తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో భూపాలపల్లి నుండి గోదావరిఖని వెళ్లాలంటే బస్సు వస్తుందో? రాదో?అర్థం కాని పరిస్థితి ఏర్పడింది, వస్తే ఒకేసారి రెండు మూడు బస్సులు వస్తాయని రాకపోతే బస్సుల కోసం గంటలకొద్దీ నిరీక్షణ తప్పడం లేదని వారు వాపోయారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీలో మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. దీంతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో మహిళా ప్రయాణికుల రద్దీ తీవ్రంగా పెరిగింది. కనీసం నిల్చోడానికీ బస్సుల్లో స్థలం ఉండటం లేదు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచడంలో భూపాలపల్లి, గోదావరిఖని, మంథని,డిపో అధికారులు విఫలమయ్యారు.భూపాలపల్లి నుండి గోదావరిఖనికి 5 డిపోలకు చెందిన బస్సులు తిరుగు తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ప్రభుత్వ ఉద్యోగు ల తో పాటు సామాన్య ప్రయాణికులు తమ తమ అవసరాల నిమిత్తం భూపాలపల్లి, హనుమకొండ,వరంగల్,కాళేశ్వరం,ఈ రూటులో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం ప్రారంభించిన తర్వాత ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెరగాల్సింది పోయి అంతకుముందు కంటే బస్సులు క్రమ క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. భూపాలపల్లి, రూట్లో ప్రైవేట్ అద్దె బస్సులు బస్సులు ఎక్కువగా తిరుగుతాయి, అగ్రిమెంట్ ఐపోయిన అద్దె బస్సుల స్థానంలో సంస్థ బస్సు నడపాల్సింది పోయి మాకేం సంభంధం లేదన్నట్టు వ్యవహరించడం వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తుంది దానికితోడు పొద్దంతా ఒకదాని వెంట మరోటి నడుస్తున్న చీకటి పడగానే ఒక్క బస్సు కూడా కనబడ డం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

# అక్రమ అరెస్ట్ లను ఖండించండి తుడుందెబ్బ ఉద్యమం ఆగదు

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర**

**మంగపేట మార్చి 22 : మన దునియా న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం గంపొనీగూడెం ఎస్టీ కాలనిలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ అధ్యక్షుతన సమావేశం ఏర్పాటు చేయగ ముఖ్యధితిగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర హాజరై మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణాల భాగంగా డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ గారిని మరియు సహా చర రాష్ట్ర కమిటీ నాయకులు జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పోడెం బాబు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము .వీరిని వెంటనే విడుదల చేయాలి. ఈ చర్య ప్రత్యక్షంగా పరోక్షంగా లంబాడీల యొక్క కుట్రలో భాగంగా జరుగుతున్నటువంటి కుట్ర...తుడుం దెబ్బ ఉద్యమకారుల పైన ఉద్యమాల పైన చేస్తున్నటువంటి దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నము ఇలాంటి కుట్రలు కుతంత్రాలతో తుడుందెబ్బ ఉద్యమాన్ని అణిచివేసే ప్రసక్తి లేదు.ఇలానే కుట్ర దారుల యొక్క కుట్రలు ఆదివాసి ఉద్యమాల పైన నిర్బంధాన్ని పోలీసు యంత్రాంగం మోపే ప్రయత్నం చేస్తే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చే శక్తి తుడుం దెబ్బ ఉద్యమానికి ఉద్యమకారులకు ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నాము. ఇది ఆ ప్రజా సమీకమైన చర్య పోలీసులు వెంటనే డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ని సహచర ఉద్యమకారులను జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పోడెం బాబును వదిలిపెట్టి మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణానికి సహకరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము తుడుందెబ్బ జిల్లా ములుగు అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర తుడుందెబ్బ మంగపేట మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్. ప్రధాన కార్యదర్శి కోరేం మొగిలి. ఈసాల భాగ్యరాజు. ఎట్టి రవి. చాట్ల నాగేష్. నారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఆసిఫాబాద్ :పత్తిచేనులో పసికందు...

**మన దునియా,కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,కాగ జ్ నగర్: మార్చి 22**



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగ జ్ నగర్ మండలం వల్లగొండ గ్రామపంచాయతీ సీతానగర్ శివారులో పత్తి చేనులో పసికందును గుడ్డలో కట్టి పడేసిన ఘటన శనివారం కలకలం రేపింది. స్థానికులు ఉదయం పత్తి చేను వైపు వెళ్లగా శిశువు అరుపు వినిపించింది, అటు చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడకి చేరుకొని చేనులో సంచిలో చుట్టి పడేసి ఉన్న ఆడ శిశువును సురక్షితంగా బయటకు తీసి కాగ జ్ నగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి ట్రీట్మెంట్ అందించారు . విషయాన్ని బాల సంరక్షణ అధికారి మహేశ్ కి తెలపడంతో సిబ్బందితో ఆయన చేరుకొని ఒక రోజు వయసున్న శిశువును బాల సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు విచారణ చేపట్టారు. కన్నపేగు బంధాన్ని తెంచుకుని కసాయిగా మారిన తల్లి ఆమె కుటుంబీకులను కర్కశత్వాన్ని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు...

## తల్లి శవం వద్ద రాత్రంతా మూడేళ్ల చిన్నారి రోధన

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్య**

**మృతురాలు రంగారెడ్డి గూడకు చెందిన పోతుల శోభారాణి**

**నర్సింహులుతో శోభారాణికి వివాహేతర సంబంధం**

**మన దునియా,రంగారెడ్డి గూడకు: మార్చి 22**



ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వివాదంలో మహిళ దారుణ హత్య గురైంది. స్థానికుల కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామపంచాయతీ రంగారెడ్డిగూడకు చెందిన పోతుల శోభారాణి (30) వివాహం మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ గ్రామానికి చెందిన రాజుతో పదేండ్ల క్రితం జరిగింది. వీరి వైవాహిక జీవితం కొన్నేండ్ల పాటు సాఫీగా సాగింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన నర్సింహులుతో శోభారాణికి వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం భర్తకు తెలిసి ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో నెలరోజుల క్రితం శోభారాణి భర్త రాజును వదిలేసి పిల్లలతో కలిసి తల్లిగారింటికి వచ్చింది. అప్పటి నుంచి నర్సింహులు శోభారాణిని పెళ్లి చేసుకుంటానని కుల పెద్దలతో భర్తతో మాట్లాడాడు. దీంతో ఆగ్రహానికి గురైన భర్త రాజు శోభారాణిని శనివారం రాత్రి అత్యంత దారుణంగా చంపి రంగారెడ్డిగూడ- తంగడపల్లి రహదారిలో చెట్ల పొదల్లో పడేశాడు. ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన రైతు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మూడేళ్ల చిన్నారి తల్లి శవం వద్ద రాత్రంతా రోదిస్తూ గడపడం చూసిన గ్రామస్తులు కన్నీటి పర్యంతము య్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## శ్రీశైలం మల్లన్నకు రికార్డ్ ఆదాయం.. నెల రోజుల్లో 77.19 కోట్లు

**మన దునియా,నంధ్యాల(శ్రీశైలం): మార్చి 22**




శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి ఉగాది మహోత్సవాల వేళ రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. గత 30 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ? 7,19,58,064 నగదు వచ్చినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. నగదుతో పాటు 122 గ్రాముల బంగారం, 6.5 కేజీల వెండి, వివిధ దేశాలకు చెందిన విదేశీ కరెన్సీని భక్తులు మొక్కుబడిగా చెల్లించుకున్నారు. శనివారం కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు.

## ఇబ్రహీంపట్నం లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**సత్ప్రవర్తనతో మెలగకుంటే చర్యలు తప్పవు**

**సీఐ. సుబ్రహ్మణ్యం**

**మన దునియా,ఇబ్రహీంపట్నం:మార్చి 22**



రౌడీ షీటర్లు సత్ర్పవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సి ఐ.సుబ్రమణ్యం హెచ్చరించారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, సత్ర్పవర్తనతో మెలగాలని కఠినంగా హెచ్చరించారు .రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ. సుబ్రహ్మణ్యం, ఎస్.ఐ లు సత్యవతి,చక్రధర్, శ్రీను మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తుడుందెబ్బ సమావేశాలకు వెళ్తుంటే మహబాద్ పోలీసు శాఖ అడ్డుకోవడం విడ్డూరంగా ఉంది

**ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ అసలు ఉందా? లేదా?**

**తాడ్వాయి మార్చి 22: మన దునియా న్యూస్**




ఈరోజు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ మరియు రాష్ట్ర కమిటీల తేదీ:11/03/2026 మేడారం డిక్లరేషన్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల్లో 18 జిల్లా కమిటీలు,175 మండల కమిటీలు 2000 గ్రామ కమిటీల నిర్మాణం చేయడంలో భాగంగా తేదీ: 15 /3 / 2026న ములుగు జిల్లా కమిటీని పూర్తిచేసుకుని రెండవ దఫలో తేదీ 22/3/ 2026 న మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం చేయడంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో వీర భద్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి వెళ్లే క్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఆదివాసి కళా సమితి రాష్ట్ర నేత యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ ల ను పోలీసులు మార్గం మధ్యలో అడ్డుకొని మీకు అనుమతి మీటింగ్ కి వెళ్లే అనుమతి లేదని పై నుండి ఆర్డర్ అని అడ్డుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ అరెస్టు చేసి బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు అనంతరం అరెస్టు కాబడిన రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి లు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామిక దేశమా ప్రజాస్వామ్య పాలన ఈ రాష్ట్రంలో నడుస్తుందా? పాకిస్తాన్ లో ఉన్నామ తెలంగాణలో ఉన్నామా? అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం కేవలం 50 నుంచి 60 మందితో జరిగే సమావేశాలను కూడ జరగనివ్వకుండా లంబాడీలు కుట్రలు చేస్తుంటే ఆ కుట్రలను పసిగట్టి ప్రజాస్వామ్య హక్కులను ప్రాథమిక హక్కులను స్వేచ్ఛ హక్కులను భంగం కలగకుండ చూడాల్సిన ప్రభుత్వం ఇంటలిజెన్స్, పోలీస్ శాఖ ఏకంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న దాన్ని కురవి పోలీస్ లు వెళ్ళి క్యాన్సల్ చేసి తుడుందెబ్బ మీటింగ్ కి ముందుగా మేము దరఖాస్తు చేసుకున్న ప్రకారం అనుమతి ఇచ్చి మళ్ళీ పోలీస్ లు పర్మిషన్ లేదని మా ప్రజాస్వామిక హక్కులను పోలీస్ శాఖ తన ఆధీనంలోకి తీసుకొని తుడుం దెబ్బ నేతలను తాడ్వాయి పోలీస్ స్టేషన్లో గూడూరు పోలీస్ స్టేషన్ లో కురవి పోలీస్ స్టేషన్ లో ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజా స్వామ్య వ్యతిరేక చర్య అని అన్నారు. దీనిని పోలీస్ శాఖ పునర ఆలోచన చేయాలని అన్నారు. మాకు సమావేశాలు పెట్టి మా తుడుం దెబ్బ నిర్మాణాలు చేసుకునే హక్కు కూడ మీరే నిర్ణయం చేస్తే ఇక దీనికి ప్రజాస్వామ్యం అని పేరు ఎందుకని అన్నారు ఇది ప్రజా ప్రభుత్వము నా లంబాడా ప్రభుత్వము అని వీరుచుకుపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం చేతుల మీద నడుస్తుందా లేక లంబాడ రాజకీయ కుట్రలు చేసే నాయకుల చేతిలో ప్రభుత్వాలు నడుస్తున్నాయ సమాధానం చెప్పాలని అన్నారు. ఆదివాసి ప్రాంతంలో భద్రాచలంలో పక్కా రాష్ట్రము వ్యక్తి కర్ణాటక సేవాలాల్ జయంతి వేడుకలు జరుపుతుంటే ఆదివాసి సంఘాలు వ్యతిరేకించిన గాని లంబాడీల పక్షాన చేరి దగ్గర ఉండి పోలీస్ శాఖ ఉత్సవాలు జరుపుతుంది. కోయ ల ఇలవేల్పు కురవి మల్లన్న సన్నిధిలో ఆదివాసీలు సమావేశం జరుపుకుంటే ఎందుకు పోలీస్ లు భద్రత ఇవ్వలేకపోతున్నారో సమాధానం చెప్పాలి అన్నారు. మొత్తం మీద లంబాడాల ఆధిపత్యం రాష్ట్రంలో చెలరేగిపోతుందని లంబాడీల వికృత చేస్తలే ప్రజాస్వామ్య వ్యవస్థ ముందు గెలుస్తున్నాయని కనీసం మీటింగ్ పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అంటే ఇక ఆదివాసీల రిజర్వేషన్ల దోపిడి భూముల దోపిడి విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో దోపిడి ఇంకా ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు ఆదివాసి సమాజం ఇప్పటికైనా గాని మేలుకోవలసిన అవసరం ఉందని లంబాడీల తొలగింపు కు వైపు ప్రతి గూడెం కదలవలసిన అవసరం ఉందని అన్నారు రాజకీయ పార్టీల కావాల్సింది లంబాడీల ఓట్లని లంబాడీల ఓట్లు అధికంగా ఉన్నాయి కాబట్టి వారి ఆదివాసీలు అంటే చులకన అని అన్నారు అన్నింటికీ లెక్కలు తేలుస్తామని లెక్కలు తేల్చుడానికే రాష్ట్రవ్యాప్త తుడుం దెబ్బ ఉద్యమ నిర్మాణం జరుగుతుందని నేతలు పేర్కొన్నారు వికృత చేష్టలు వెకిలి నవ్వులు లంబాడ దురహంకారం అన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టే రోజు త్వరలో తుడుం దెబ్బ చూపిస్తుందని అన్నారు అతి త్వరలో మహబూబాబాద్ జిల్లా కమిటీ తేదీని మళ్లీ ప్రకటించనున్నట్టు రాష్ట్ర కమిటీ పేర్కొంది ఇప్పటికే లంబాడీలు ఎస్టీ లు అని సుప్రీం కోర్టు కి నోటీసులు పంపుతూ 1900 సంవత్సరం నుండే లంబాడీలు ఎస్టీ లు అని ఆదివాసి స్పెషల్ లీవ్ పిటిషన్ కొట్టిపారేయాలని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచి తన నిజ స్వరూపం ఏంటో బయట పెట్టింది అన్నారు రాజకీయ పార్టీ లు అన్ని జై సేవలాల్ అంటూ లంబాడీ ఊడిగం చేస్తున్న సందర్భం లో ఆదివాసీలు తన నెల ను నమ్ముకొని యుద్ధం కి సిద్ధం అవ్వాలని పిలుపునీచారు దీనిలో ఆదివాసి కళా సమితి నేతలు యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ లు ఉన్నారు

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సిఎం రేవంత్..

**మన దునియా,సిద్దిపేట జిల్లా: మార్చి 22**

నంగునూరు మండలం,నర్మెట గ్రామంలో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ ఫాం కర్మాగారాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు.సుమారు రూ.300 కోట్ల వ్యయంతో మలేషియా సాంకేతికతతో ఈ ఫ్యాక్టరీని నిర్మించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులకు 'రైతు భరోసా' నిధులను కూడా విడుదల చేశారు.ఈ కర్మాగారం ద్వారా వేలాది మంది రైతులకు మేలు కలగడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,వ్యవసాయాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ స్పష్టం చేశారు.పాల్గొన్న మంత్రులు,ఎమ్మెల్యేలు,వ్యవసాయ శాఖ అధికారులు.




# రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి





- **రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి.**
- **తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**

**మన దునియా,సూర్యాపేట, మార్చి 22**

రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో జరిగిన అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని దీంతో రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన ఎంతోమంది నిరుద్యోగులు కుటుంబ పోషణకు కష్టంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లో నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనాలు నిర్మించి కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూర్చునేందుకు కుర్చీలు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్ల సౌకర్యం తో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. 5 ఎకరాల లోపు వెంచర్లు చేసిన ప్రాంతాలలో ప్లాట్ నెంబర్లతోనే రిజిస్ట్రేషన్ చేసేలా ప్రత్యేక జీవో తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షునిగా ఎన్నికైన పంతంగి వీరస్వామి గౌడ్ ను తెలంగాణ వ్యాప్తంగా గల 33 జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర కమిటీ ఎన్నిక

రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ గౌడ్,

రాష్ట్ర గౌరవ సలహాదారులుగా

కుమ్మరి కుంట్ల లింగయ్య, పందిరి మల్లేష్,

రాష్ట్ర అధ్యక్షులుగా పంతంగి వీరస్వామి గౌడ్,

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాదగాని శ్రీనివాస్ గౌడ్,

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్ల మాస చంద్రశేఖర్, బండి నాగేశ్వరరావు,బెల్లంకొండ యాదగిరి, రాష్ట్ర కార్యదర్శులుగా ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పర్వతం వెంకటేశ్వర చారి, అమరవాది శ్రావణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలుగా సామల జగ్గారెడ్డి, ఏట సతీష్, మొక్క రాము లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొంపెల్లి దశరథ సమన్వయం చేశారు.

# తెలంగాణ రైతులకు పండగ లాంటి వార్త.. నేడు బ్యాంకుల్లో నగదు జమ

**మన దునియా,హైదరాబాద్: మార్చి 22**




తెలంగాణ అన్నదాతలకు అదిరిపోయే గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి రైతు భరోసా నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. సాగు పెట్టుబడి కోసం ఇబ్బందులు పడుతున్న రైతన్నల ఖాతాల్లోకి నగదు జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించబోతోంది. మార్చి 22వ తేదీ ఆదివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్ట వేదికగా జరగనున్న ఈ కార్యక్రమంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయనున్నారు. తెలంగాణలోని సుమారు 70 లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చింది. యాసంగి సాగుకు సంబంధించి పెట్టుబడి సాయాన్ని అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. సిద్ధిపేట జిల్లాలోని నర్మటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఆయన అధికారికంగా ఈ నిధులను విడుదల చేస్తారు. ఎన్నికల కోడ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యమైనప్పటికీ, ఇప్పుడు నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ కానుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది.

**తొలి విడతలో ఎవరెవరికి వస్తాయి?**

ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం.. నిధులను మూడు విడతల్లో విడుదల చేయనున్నారు. మొదటి విడతలో భాగంగా ఎకరం లోపు భూమి ఉన్న సుమారు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.3,590 కోట్లు కేటాయించింది. రేపు సీఎం బటన్ నొక్కిన వెంటనే ఈ నిధులు ప్రాధాన్యతా క్రమంలో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్తాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరుతో ఇచ్చిన ఈ సాయాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పెంచిన మొత్తంతో రైతు భరోసా పేరుతో అమలు చేస్తోంది.

**రెండో, మూడో విడతల షెడ్యూల్ ఇదే**

రైతులందరికీ ఒకేసారి కాకుండా, భూమి విస్తీర్ణం ఆధారంగా నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడత పూర్తయిన 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల అవుతాయి. ఇందులో సుమారు రూ.2,650 కోట్లు జమ చేయనున్నారు. ఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత కింద ఏకంగా రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో వేయడానికి అధికారులు కసరత్తు పూర్తి చేశారు. దీనివల్ల పెద్ద రైతులు, కౌలు రైతులకు కూడా మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రైతు బంధు నుంచి రైతు భరోసాకు..**

గత ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు రూ.10,000 (రెండు విడతల్లో కలిపి) ఇచ్చేది. అయితే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీలో భాగంగా ఈ మొత్తాన్ని ఏడాదికి రూ.12,000కు పెంచింది. అంటే ప్రతి సీజన్ లోనూ ఎకరాకు రూ.6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. సాగు ఖర్చులు పెరిగిన తరుణంలో ఈ అదనపు సాయం తమకు ఎంతో ఆసరాగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమాచారం ప్రకారం, రేపు మధ్యాహ్నం నుంచి రైతుల మొబైల్ ఫోన్లకు నగదు జమ అయినట్లు ఎస్ఎంఎస్ రావడం మొదలవుతుంది.

# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

మార్చ్ । సోమవారం । 23 । 2026




# ములుగు అన్నంపల్లి గ్రామంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

**భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు**

**ములుగు మార్చి 22: మన దునియా న్యూస్**



ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ నేతృత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి, నవీన్, చందన స్టాఫ్ నర్స్, పవన్,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది. ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది.ఈ కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతు స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది.గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపన్నతో పాటు రాజ్ కుమార్,భూక్య కళ్యాణ్ నాయక్, సతీష్ స్వామి అఖిల్ పోరిక బాలు మంగు గణేష్ పోరిక వంశీ శిరీష్ గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**ప్రతీ వారం రెవెన్యూ క్లినిక్**

**మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లోనూ అర్జీల స్వీకరణ**

**1100 కాల్ సెంటర్, ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడి**

**మన దునియా,పల్నాడు జిల్లా: మార్చి 22**



పల్నాడు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు కలెక్టరేట్ లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన మరియు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.అర్జీదారులు గమనించాల్సినవి: సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి.గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు.అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.

డిజిటల్ పర్యవేక్షణ:

అర్జీదారులు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం కింది సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు:

హామీ అలర్ట్: సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుని ఫోన్ నంబర్‌కు మెసేజ్ వస్తుంది.

వాట్సాప్ ఉ పోస్ట్: నోటీసులు, ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇంటి చిరునామాకు కూడా పంపిస్తారు.

మున్సిపల్/మండల స్థాయిలో: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు.

'మీ కోసం' 1100 కాల్ సెంటర్:

అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని, అలాగే, meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాల జిల్లా పెరిక యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా కానుగంటి లక్ష్మణ్ వర్మ నియామకం!!

**ఖానాపూర్ ఆర్ సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చి: 22**

మంచిర్యాల జిల్లా పెరిక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్,జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చుంచు రాజు కిరణ్ మరియు రాష్ట్ర,జిల్లా పెరిక సంఘం ప్రతినిధుల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండలం కొత్తూర్ పల్లె గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మణ్ వర్మని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ వర్మ మాట్లాడుతూ..పెరిక యువత ఐక్యత కోసం,సామాజిక అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు అమలుకై

**మంగపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసి సంఘాల రిలే నిరాహార దీక్షలు చేయుటకు**


**మంగపేట మార్చి 22 :మన దునియా న్యూస్**




ములుగు జిల్లా మంగపేట మండలంలో మన్యసీమ భవనంలో ఆదివారం రోజున మంగపేట మండల అధ్యక్షులు తాటి నాగరాజు అధ్యక్షతన ముఖ్యఅతిథిగ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ తహసీల్దార్ పరిధిలోని 23 రెవెన్యూ గ్రామాల ఆదివాసీల భూ సమస్యలు పై స్థానిక ఆదివాసుల పై ఫారెస్ట్ అధికారులు దాడులపై ఆదివాసి గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములను ఫారెస్ట్ లో కలుపుకోవడానికి కందకాలు తీస్తున్నారు షెడ్యూల్డ్ ఏరియాలో ఎలాంటి రైట్స్ చట్టాలు లేని కొంతమంది వలస గిరిజనేతరులకు ఆంధ్ర గిరిజనేతరులు రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి తీసుకొని పట్టా పాస్ బుక్ ఇస్తున్నారు. ఎస్.కె మహమ్మద్ హుస్సేన్, యార్లగడ్డ వెంకట సుబ్బమ్మ, ఎన్టీఆర్ విగ్రహం. ముక్తి రవి, ముక్తి పొట్టి, ముక్తి రాములు, గిరిజన పట్టా భూమిని ఆక్రమించిన విషయం జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ములుగు తాహసిల్దార్ అనేక సార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగింది అయినను గిరిజనులకు ఫలితం లేదు అన్యాయం చేస్తున్నారు ఎందుకు 24/3/2026 రోజున మంగపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ఆదివాసీ సంఘాల రిలే నిరాహార దీక్షలు చేయడానికి ఐ రోజు సమావేశం లో నిర్ణయించడం జరిగింది ఇట్టి గిరిజనుల పట్టా భూముల అక్రమంగా భవన నిర్మాణం విగ్రహాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్యసీమ జిల్లా నాయకులు గొప్ప చంద్రకాంత్, తోలేం సుధాకర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కోరెం మొగిలి, మన్య సీమ మండల అధ్యక్షులు తాటి నాగరాజు, మన్య సీమ ఉపాధ్యక్షులు పునెం రాములు, ప్రధాన కార్యదర్శి కోమరం రవి, జబ్బ నరేష్, ముక్తి రవి, మన్య సీమ జిల్లా నాయకురలు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, మండల నాయకురాలు, నాలి సౌందర్య, వాగబోయిన లావణ్య, పునం సావిత్రి, కుర్సం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో తొలి సెమీకండక్టర్ ప్రాజెక్టు.. విశాఖకు గ్రీన్ సిగ్నల్

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 22**



ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ల తయారీ రంగం అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విశాఖపట్నంలో భారీ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) సంస్థ ఈ యూనిట్‌ను స్థాపించనుండగా, ఇందుకోసం మొత్తం రూ.2,387.81 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.ఈ ప్రాజెక్టు కోసం విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 30 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 2024--29 కింద ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఎకరా భూమిని కేవలం ఒక్క రూపాయికే కేటాయించారు.ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. మొదటి దశలో రూ.547.09 కోట్లు, రెండో దశ విస్తరణకు సుమారు రూ.1,840 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కేంద్ర ప్రభుత్వ 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' (ఐఎస్ఎం) కింద ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి పొందిన తొలి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. ఈ యూనిట్ ఏర్పాటుకు దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఏసీటీ కో లిమిటెడ్) సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. రెండో దశలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అప్లికేషన్ల కోసం అవసరమైన అత్యాధునిక ప్యాకేజింగ్ టెక్నాలజీపై దృష్టి సారించనున్నారు. ఈ భారీ పరిశ్రమ రాకతో విశాఖ నగరం దేశీయ సెమీకండక్టర్ పటంలో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

# రైతులకు భరోసా.. రేవంత్ రెడ్డి హామీతో ఆనందం

**మన దునియా న్యూస్ మార్చి 22**



ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు రైతు వేదిక లో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫిడెన్స్ ఇస్తున్న రైతులు ఇన్ని రోజులుగా కాంగ్రెస్ గవర్నమెంట్ రైతుబొరేస్తా ఇస్తదో ఏదో అనే భయం ఆందోళనలతో ఉన్న రైతులు వీడియో కాన్ఫిడెన్స్ ద్వారా రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా అకౌంట్లో పడతాయని చెప్పటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేసినారు గతంలో కేసీఆర్ ఇచ్చినట్టుగా ప్రతి పంటకి రైతుబంధు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతుల కోరుకుంటున్నారు అదేవిధంగా పామాయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధి రైతుల కోసం పెట్టటం దానివల్ల రైతులకు మేలు జరుగుతుంది అని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# అన్నీ వర్గాలను మూడోసారి మోసం చేసిన కాంగ్రెస్ బడ్జెట్.

**అంకెల గారడి తప్ప అభివృద్ధి శూన్యం.**

**అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాలి.**

**బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చి: 22**




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ .ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో డిక్లరేషన్‌లతో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని చేవెళ్ల లో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మరిచిపోయిందని మండిపడ్డారు. గతంలో కేటాయించిన బడ్జెట్‌లో 40 శాతం కూడా ఖర్చు చేయలేని ప్రభుత్వం, ఈసారి వేల కోట్ల కేటాయింపులు చేస్తున్నట్లు ప్రకటించడం గిరిజనులను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో కనీసం రూ. 2,000 కోట్లు కూడా సమర్థవంతంగా వినియోగించలేకపోయిన ప్రభుత్వం, మళ్లీ కొత్త హామీలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఇది వరుసగా మూడో బడ్జెట్ అయినప్పటికీ గిరిజనుల అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని, పథకాల అమలులో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. విద్యా రంగంలో విద్యార్థులకు అత్యంత కీలకమైన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం నిరాశ కలిగించిందని, ఉన్నత విద్య కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది పెద్ద దెబ్బగా మారిందని తెలిపారు. ఓవర్సీస్ స్కాలర్షిప్ పై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శిస్తూ, పంటలకు గిట్టుబాటు ధరలు, సాగుకు మద్దతు, రుణమాఫీ వంటి అంశాల్లో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు.నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, నిరుద్యోగ భృతి ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ. 24,000లో సంవత్సరానికి రూ. 12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉన్నదని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ. 4,000 చొప్పున పెన్షన్లు బకాయిలుగా ఉన్నాయని, పేద కుటుంబాల ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు.బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా రూ. 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న రూ. 4,000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు 18 ఏళ్లు నిండిన వారికి ఇస్తామని చెప్పిన రూ. 2,500 మహాలక్ష్మి పథకం అమలు ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు రైతు భరోసా పేరుతో రూ. 15,000 ఇస్తామని చెప్పి, ఇప్పటికే ఉన్న రైతుబంధు పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయారని విమర్శించారు. సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ మోసాలను గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# పంజాగుట్టలో విషాదం.. బాల్కనీ స్లాబ్ కూలి ఇద్దరు మృతి

**మన దునియా హైదరాబాద్: మార్చి 22**

పంజాగుట్ట: బాల్కనీ స్లాబ్ కూలి ఇద్దరు మృతిచెందిన ఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంబాగ్‌కు చెందిన దేవీదాస్ (56), అతడి అల్లుడు వరుసైన వివేక్ (32)లు ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నారు. కుందన్ బాగ్ మెథడిస్ట్ కాలనీలోని శ్రీవాత్స అపార్ట్‌మెంట్ యజమాని ద్వారకాప్రసాద్ పనుల నిమిత్తం వారిని తన ఇంటికి పిలిపించాడు. ముగ్గురూ కలిసి మూడో అంతస్తుకు చేరుకొని పనుల గురించి మాట్లాడుతుండగా.. ఒక్కసారిగా బాల్కనీ స్లాబ్ కూలిపోయింది. దీంతో ముగ్గురూ కింద పడిపోయారు. దేవీదాస్, వివేక్ అక్కడికక్కడే మృతిచెందారు. ఇంటి యజమాని ద్వారకా ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా మార్చి 22 మన దునియా**

నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు ఆదివారం ములుగు మండలం ఇంచర్ల గట్టమ్మ వద్ద  పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో  రామప్ప ప్రాంత సుస్థిర పర్యాటక సర్క్యూట్ లో భాగంగా నిర్మిస్తున్న టూరిజం విలేజ్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క టూరిజం విలేజ్ నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా నాణ్యత ప్రమాణాల విషయంలో నిరంతరం అధికారులు తనిఖీ చేస్తూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అభివృద్ధి నిర్మాణ పనులలో గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి ఇంచర్ల సర్పంచ్ స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ అంతా అంకెల గారడీ.. ప్రజలకు మొండిచేయి!!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చ్ 22.**

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు - గుర్రం రాజారామ్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దారుణంగా మోసం చేసేలా ఉందని,ఇందులో సకల జనులకు మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి విమర్శించారు.ఆదివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

హామీల అమలులో వైఫల్యం

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవని ఆయన ఆరోపించారు.రాజారామ్ రెడ్డి లేవనెత్తిన ప్రధానాంశాలు ఇవే.

మహిళలకు అన్యాయం:

నెలకు ?2,500 ఇస్తామని చెప్పి ఇప్పుడు బడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తకపోవడం మహిళా లోకాన్ని వంచించడమే.

రైతు భరోసా ఎక్కడ?:

రైతులకు ఇస్తామన్న ?15,000 రైతు భరోసా గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం గమనార్హం.

ఆరు గ్యారంటీల విస్మరణ:

అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్,ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా వాటికి చట్టబద్ధత కల్పించలేదని మండిపడ్డారు."ప్రపంచ ఎన్నికల చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ 'అభయహస్తం' మేనిఫెస్టో ఒక అతిపెద్ద ఫ్రాడ్.అంకెల గారడీతో ప్రజల చెవిలో పువ్వులు పెట్టాలని చూస్తున్నారు." అని మండిపడ్డారు.




కుంభకోణాల కోసమే బడ్జెట్:

ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలిరోజే ఆరు గ్యారంటీల ఫైలుపై సంతకం చేశారని,కానీ ఇప్పటివరకు ఏ వర్గానికి న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు.కేవలం కుంభకోణాలకు పాల్పడడానికే ఈ బడ్జెట్‌ను రూపొందించారని,పేదల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్,మాజీ కో అప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్,మాజీ ఎంపీపీ చెటుపల్లి సత్యం,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,వొల్లాల నర్సా గౌడ్,బందెల ప్రేమ్ సాగర్,రవి,మల్లేష్,ఇప్ప రాకేష్,దాసరి శ్రీనివాస్,దుర్గం లక్ష్మణ్,శ్రీధర్ రావు,సోషల్ మీడియా అధ్యక్షుడు జునుగురు గణేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు.. ప్రభుత్వం కొత్త సవరణలు

**మన దునియా,హైదరాబాద్: మార్చి 22**

హైదరాబాద్:తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012'కి సంబంధించి ప్రభుత్వం కీలక సవరణలు చేసింది. ఈ మేరకు జీవో జారీ చేసింది. దీని ప్రకారం.. 21 మీటర్లు, అంతకంటే ఎక్కువ ఎత్తుతో నిర్మించనున్న వాటిని హైరైజ్ భవనాలుగా గుర్తించనున్నారు. 750 చ.మీ నుంచి 2000 చ.మీలు ఉన్న స్థలంలో 18-21 మీటర్ల భవనాలు నిర్మించాలంటే టీడీఆర్ వినియోగం తప్పనిసరి. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ వినియోగంతో సెట్‌బ్యాక్ సడలింపు ఇచ్చారు.  ఇప్పటి వరకు 2012లో జారీ చేసిన ఉత్తర్వులోని నిబంధనలు అమల్లో ఉన్నాయి. వాటికి కాలానుగుణంగా ప్రభుత్వాలు సవరణలు చేశాయి. వీటివల్ల లాభంతో పాటు సమస్యలూ వస్తున్నాయని ప్రణాళిక విభాగం భావించింది. అదే సమయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 2016లో నిర్మాణ అనుమతులకు కొత్త చట్టాలను తీసుకొచ్చింది. వాటిని దృష్టిలో ఉంచుకుని కొత్త నిబంధనలను ప్రభుత్వం తీసుకొచ్చింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు పునాది







**స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారం**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అడవుల సంరక్షణ అందరి బాధ్యత**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా మార్చి 22 మన దునియా**

గోవిందరావుపేట మండలం పస్రా అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అడవుల సంరక్షణ ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలని అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు పంటలు సమృద్ధిగా పండాలన్న రైతులకు సరిపడా వర్షపాతం నమోదు కావాలన్నా అడవులే కీలక పాత్ర పోషిస్తాయని అడవులు అంతరించిపోతే మానవ మనుగడ సైతం అంతరించిపోతుందని తెలిపారు చతిస్గడ్ ప్రాంతంలో ఇప్ప చెట్లను దైవంగా భావిస్తూ వాటిని అక్కడి ప్రజలు సంరక్షించుకుంటారని అన్నారు అడవుల ద్వారా గిరిజనులకు గిరిజనేతరులకు అనేక లాభాలు ఉంటాయని స్థానిక గిరిజనులు సైతం అటవీ ఉపాధి పొందుతున్నారని అన్నారు అడవిని సంరక్షించడంలో అటవీ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు యువకులు సహాయ సహకారాలు అందించినప్పుడు పూర్తిస్థాయిలో అడవుల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు కొంతమంది స్వలాభం కోసం వేసవి కాలంలో అడవులకు నిప్పు పెట్టడం వల్ల మొక్కలు ఔషధ గుణాలున్న చెట్లు కాలిపోతున్నాయని వన్యప్రాణులను వేటాడడం చెట్లను నరకడం వంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ములుగు జిల్లా ప్రకృతి రమణీయమైన జిల్లాగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుందని ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలు దట్టమైన అటవీ ప్రాంతాలలో ఉండటంతో అనేకమంది పర్యాటకులు ములుగు జిల్లా అందాలను తిలకించడానికి వస్తున్నారని తెలిపారు అటవీ దినోత్సవం వేడుకలకే పరిమితం కాకూడదని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు రోడ్డు పక్కన చెరువు గట్ల వెంట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి కోరారు ములుగు జిల్లాను అటవీ సంరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక అడవి శాతం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు స్వచ్ఛమైన ప్రకృతి రమణీయమైన వాతావరణం ములుగు ప్రాంతంలో కలిగి ఉంటుందని అన్నారు అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించాలంటే అడవులే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు అడవుల విస్తీర్ణం పెంచడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ లాంటి సమస్యలను అరికట్టవచ్చని అన్నారు అనంతరం జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతం అధిక అటవీ విస్తీర్ణం కలిగి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు అడవుల సంరక్షణ ప్రథమ కర్తవ్యం గా అటవీ సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు ఉద్దేశపూర్వకంగా అడవులకు ముప్పు వాటిల్లే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు వైల్డ్ లైఫ్ అభయారణ్యంలో బ్లాక్బెర్రీ ఐలాండ్ తాడ్వాయి హాట్స్ జంగిల్ సఫారీ బంధాల వ్యూ పాయింట్ వంటి పర్యాటక ప్రాంతాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు అనంతరం అడవుల సంరక్షణ - ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు అనంతరం పసర గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో 35 లక్షల రూపాయల నిధులతో రాజీవ్ కాలనీ కి అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అంతర్గత సిసి రోడ్డు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కునే వారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉండాలని దీనిద్వారా అనేక లాభాలు సమకూరుయని త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి శిక్షణ ఐ ఎఫ్ ఎస్ ప్రథమేష్ కేశవ్ తాడ్వాయి ఎఫ్ డి ఓ వజ్రారెడ్డి ఏటూరూనాగారం ఎఫ్ డి ఓ రమేష్ పసర సర్పంచ్ సుమలత పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు అటవీ శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



# అవమానాలు ఇక చాలు... రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి



**మన దునియా,జగిత్యాల జిల్లా:మార్చి 22**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. “అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను” అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు.తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. “నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి” అని ఆయన కార్యకర్తలను కోరారు.జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

# క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పొల్యూషన్


**నీటి కోసం పోరాటం చేస్తున్న ప్రజలు**

**అపరిశుభ్రత నీటితో అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన**

**గ్రౌండ్ లెవెల్ పొల్యూషన్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

**మన దునియా,షాద్ నగర్:మార్చి 22**

షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో భూగర్భ జలాల కలుషితంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం...క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పూర్తిగా కలుషితం కావడంతో తాగునీరు మాత్రమే కాదు, రోజువారీ అవసరాలకే కూడా అనుకూలంగా లేకపోయింది.గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చివరకు మీడియాను ఆశ్రయించారు. మిషన్ భగీరథ నీరు కేవలం రెండు గంటలు మాత్రమే రావడంతో సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయంగా బోరు నీటిని ఏర్పాటు చేసుకుందామని అనుకుంటే అది పూర్తిగా పొల్యూషన్ తో కెమికల్ రసాయనాలతో అనారోగ్యాలకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం సజావుగా సాగాలంటే స్వచ్ఛమైన నీరు అవసరం.కానీ ప్రస్తుతం మాకు లభిస్తున్న నీరు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలుషిత నీటిని ఉపయోగించడం వల్ల చర్మవ్యాధులు, జ్వరాలు వంటి సమస్యలు పెరిగిపోయాయని వారు చెబుతున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాయని,చికిత్స ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నామని తెలిపారు.మధ్యతరగతి కుటుంబాలు తమ సంపాదనలో పెద్ద భాగాన్ని ఆరోగ్య పరిరక్షణకే ఖర్చు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వాగ్దానాలు చేస్తూ తరచూ వస్తారని, కానీ గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికే ఈ సమస్య క్రిస్టియన్ కాలనీలో తీవ్రరూపం దాల్చగా, రాబోయే రోజుల్లో సమీపంలోని రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నిపుణుల బృందంతో భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి, దీర్ఘకాలిక పరిష్కారం తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నీరు జీవానికి ఆధారం అదే కలుషితమైతే జీవనం సంక్షోభంలో పడుతుంది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనల చేపడతామని హెచ్చరించారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం




## ధురంధర్–2లో ఓ సీన్‌లో కెమెరామన్ కూడా కనిపించడంపై నెటిజన్ల ట్రోలింగ్

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే, ఇంత పెద్ద హిట్ సినిమాలో దొర్లిన ఓ చిన్న పొరపాటు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా, సూక్ష్మ విషయాల్లో కూడా ఎంతో శ్రద్ధ తీసుకుంటాడని పేరున్న దర్శకుడు అదిత్య ధర్‌ను నెటిజన్లు సరదాగా ట్రోల్ చేస్తున్నారు.విషయంలోకి వెళితే, సినిమాలో ఓ కీలకమైన ఫైట్ సీన్‌లో ఈ మిస్టేక్ జరిగింది. రెండు పాత్రల మధ్య బాత్రూమ్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరిస్తున్నప్పుడు, కెమెరా వెనక్కి జరగ్గా.. అద్దంలో కెమెరామన్ ప్రతిబింబం స్పష్టంగా కనిపించింది. కెమెరా పట్టుకుని ఉన్న ఆ వ్యక్తిని నెటిజన్లు వెంటనే గుర్తించి, ఆ క్లిప్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు.సాధారణంగా అదిత్య ధర్ తన సినిమాల్లోని 'పీక్ డీటెయిలింగ్'కు ప్రసిద్ధి. ప్రతి చిన్న విషయాన్ని ఎంతో శ్రద్ధగా చూపిస్తాడని ఆయనకు పేరుంది. ఇప్పుడు అదే 'పీక్ డీటెయిలింగ్' అనే పదాన్ని వాడుతూ, 'కెమెరామన్‌ను కూడా చూపించడం పీక్ డీటెయిలింగ్' అంటూ నెటిజన్లు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. కొందరు 'ఇది పీక్ డీటెయిలింగ్ తప్పుదారి పట్టింది' అని కామెంట్ చేయగా, మరికొందరు 'క్రిస్టోఫర్ నోలన్ సినిమాలో కూడా ఇలాంటి పొరపాటు జరిగింది' అంటూ పోలుస్తున్నారు.ఈ వైరల్ వ్యవహారంపై దర్శకుడు అదిత్య ధర్ ఇంకా స్పందించలేదు. మార్చి 19న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.501 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిన్న పొరపాటు సినిమా విజయంపై ఎలాంటి ప్రభావం చూపకపోగా, ఆన్‌లైన్‌లో మరింత బజ్ క్రియేట్ చేయడానికి దోహదపడింది.

## గోల్డ్ స్మగ్లింగ్: రూ.2 కోట్లు మోసపోయిన కన్నడ నటి రన్యా రావు!

కన్నడ చిత్ర పరిశ్రమను కుదిపేసిన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నిందితురాలైన నటి రన్యా రావుకు సంబంధించి ఓ విస్తుపోయే నిజం బయటపడింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన ఆమె, అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు నష్టపోయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది.తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ప్లాన్ చేసింది. ఇందుకోసం 'బెన్' అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. అయితే, ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని, బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు.ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి (ఏడీజీపీ) కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే 'ప్రొటోకాల్' సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. దీని ద్వారా కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది.2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. దీని విలువ సుమారు రూ.102 కోట్లు ఉంటుందని అంచనా.ప్రస్తుతం ఈ కేసులో రన్యా రావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఆమెకు సుమారు రూ.102.55 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈ కేసులో ఆమె తండ్రి పాత్రపై కూడా అంతర్గత విచారణ కొనసాగుతోంది.



# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి








**ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు**

**నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా మార్చి 22 మన దునియా**

గోవిందరావు పేట మండలం పస్రా గ్రామం లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోడ్స్ డ్రైనేజీలు పరిశుభ్రత కార్యక్రమంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని భూగర్భ జలాలను పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు చెరువులను కాపాడుకుంటూనే అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యర్థాలను చెత్తను విచ్చలవిడిగా రహదారుల పైన పరిసర ప్రాంతాలలో వేయకుండా ప్రత్యేకంగా చెత్త కుండీలను ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలని సూచించారు పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం గ్రామ పరిశుభ్రత లో కీలకపాత్ర పోషిస్తుంటారని వారందరిని చిన్న చూపుతో చూడకుండా గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించి వివిధ వ్యాపారాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించడానికి పాఠశాల విద్యార్థులకు కూడా పాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు పాల కొరత సమస్య తీర్చడం కోసం మహిళా సంఘాల సభ్యులు గేదెల పెంపకం పై ప్రత్యేక దృష్టి సాధించాలని దీని ద్వారా పాల సమస్య తీయడంతో పాటు వారికి ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరతాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇందిరమ్మ బీమా పాలసీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని రేషన్ కార్డు పొందని నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు గ్రామాలలో కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఒకే చోట చేరి పండుగ జరుపుకోవడానికి గ్రామ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం జరుగుతుందని వారు కూడా గ్రామ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు సలహాలు సూచనలు అందిస్తారని గ్రామస్తులు కలిసి మెలిసి పండగ నిర్వహించుకోవాలని ఆత్మీయ సమ్మేళనం తరహాలో గ్రామ పెద్దలను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత పనులు నిర్వహించి పెండింగ్ ఫైల్స్ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా మార్చ్ 12వ తేదీన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పారిశుధ్యం నీటిని పొదుపు పలు అంశాలలో కూడా ప్రజాప్రతినిధులు శ్రద్ధ కనపర్చాలని అన్నారు పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ స్వచ్ఛత విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో పారిశుద్ధ్యం కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని ఏప్రిల్ మే నెలలో గ్రామాల తో పాటు గిరిజన హ్యాబిటేషన్లలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా గ్రామాలకు సమీపంలోని బావుల నుండి నీటిని ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు అటవీ ప్రాంతాలలో ఉండే గిరిజన హ్యాబిటేషన్లలో కూడా ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అవసరమైన చోట బబుల్ క్యాన్స్ తో కూడా నీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.నీటి పొదుపు పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక లతో కలిసి పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు అనంతరం జల మహోత్సవం ప్రతిజ్ఞ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం ఝూన్సీ కిరాణం నుంచి సినిమా హాల్ ముందు నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు జల మహోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు డిప్యూటీ ఈ ఈ సునీత పసర సర్పంచ్ సుమలత ఎంపీఓ సుమలత కార్యదర్శి శరత్ స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రామ్ చరణ్ 'పెద్ది'లో మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమాపై ఓ ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ స్పెషల్ సాంగ్‌లో మృణాల్‌తో పాటు మరో ఇద్దరు హీరోయిన్లు కూడా ఉంటారని కొందరు అంటుండగా, కేవలం ఆమె మాత్రమే ఉంటుందని మరికొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ప్రస్తుతం 'పెద్ది' చివరి దశ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులతో శరవేగంగా ముందుకు సాగుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com